తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ బుధవారం 26 - 08 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 3

# స్టూడెంట్స్‌కు లైబ్రరీ పట్ల ఆసక్తి పెంచాలి



## స్మార్ట్ ఫోన్లు వదిలి పుస్తకాలు చదివేలా ప్రోత్సహించాలి

## మోత్కూరు గ్రంథాలయంలో డే విత్ లైబ్రరీ విజేతలకు నగదు బహుమతులు అందజేత

## గ్రంథాలయ అభివృద్ధికి చైర్మన్ మత్స్యగిరి కృషి అభినందనీయం

**ప్రజావారధి/మోత్కూరు**

స్టూడెంట్స్‌కు లైబ్రరీ పట్ల ఆసక్తి పెంచాలని, గ్రంథాలయ ప్రాముఖ్యతను వివరించి విద్యార్థులు స్మార్ట్ ఫోన్లు వదిలి పుస్తకాలు చదివేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మినర్సింహారెడ్డి అన్నారు. మోత్కూరు శాఖా గ్రంథాలయంలో వేసవి సెలవుల్లో నెల రోజులు నిర్వహించిన డే విత్ లైబ్రరీ కార్యక్రమంలో భాగంగా క్రమం తప్పకుండా లైబ్రరీకి వచ్చి పుస్తకాలు చదివిన 10 మంది విజేతలకు రూ.2500 చొప్పున నగదు బహుమతులు, మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు సెల్ ఫోన్లకు బానిసలు కాకుండా విలువైన సమయాన్ని వృథా చేయకుండా గ్రంథాలయాల బాట పట్టించేందుకు గ్రంథాలయ చైర్మన్ మత్స్యగిరి వినూత్నంగా చేపట్టిన 'డే విత్ లైబ్రరీ' కార్యక్రమం అభినందనీయమన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను గ్రంథాలయాల బాట పట్టించి పుస్తక పఠనం అలవాటు చేయించడం హర్షణీయమన్నారు. గ్రంథాలయంలో ఉన్న విలువైన పుస్తకాలను చదవడం ద్వారా విషయ పరిజ్ఞానంతో పాటు మానసిక వికాసం పెంపొందుతుందని, క్రమశిక్షణ, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. డే విత్ లైబ్రరీ కార్యక్రమంలో పిల్లలకు ఇబ్బందులు కలగకుండా పుస్తక పఠనం సమయంలో స్నాక్స్ అందించడం వారిని ప్రోత్సహించడమే అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న తన తల్లిదండ్రులు పల్లెర్ల సరస్వతి రంగయ్య జ్ఞాపకార్థం నలుగురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయానికి తన వంతు సహకారం ఎల్ల వేళలా ఉంటుందని ప్రకటించారు. అనంతరం దాతలను సన్మానించారు. గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్య గిరి అధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి, మోత్కూరు విజయ లక్ష్మి ట్రస్ట్ మెమోరియల్ చైర్మన్ మోత్కూరి బ్రహ్మచారి అమెరికా నుండి సందేశాన్ని అందించారు. అనంతుడు ఫౌండేషన్ చైర్మన్ మోత్కూరి శ్రీనివాస్, పుట్ట దయాకర్, నాగలి సంధ్య సైదులు విద్యార్థులకు నగదు బహుమ తులు అందించారు. మహమ్మద్ అలీ తన తమ్ముడు జానీ జాపకార్థం మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కురిమిళ్ల ప్రమీల, ఉన్నత పాఠశాల హెచ్ఎం దేవినేని అరవిందరాయుడు, గ్రంథాలయ వైస్ చైర్మన్ పోచం భిక్షపతి, డైరెక్టర్ చేకూరి భిక్షం, రేణిగుంట ప్రణతి, మహమ్మద్ రఫీ, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూని యన్ నాయకులు మర్రి ఆనందం, బయ్యని రాజు, ఉయ్యాల అంజయ్య, లైబ్రరీ ఇంచార్జ్ చిలకమర్రి బాబుచారి, కొయ్యలకారి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావారధి
తెలంగాణ
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక






# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. మున్సిపల్ కేంద్రంలోని 11వ వార్డులో మొక్కలు నాటే కార్యక్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందుకోసం మొక్కలు నాటి పెంచాలని కోరారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పలు వార్డుల్లో ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కౌన్సిలర్లు కుర్మిళ్ల ప్రమీలరాములు, సుల్తాన్ స్వామి, కొండ శోభసోంమల్లు, మొగుళ్ల అనురాధ,



పన్నాల శ్రీవిద్యశ్రీనివాస్‌రెడ్డి, బీసు శ్రీకాంత్, నల్ల మధు, కారుపోతుల వెంకన్న, మెంట రమణనగేష్, కమిషనర్ జి.నర్సయ్య, మార్కెట్ డైరెక్టర్ ఎండి.సమీర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్‌కుమార్, బొడ్డుపల్లి శ్రావణ్, వార్డ్ ఆఫీసర్లు సంధ్య రాణి, సుప్రియ, కిరణ్, మహేష్, నిఖిల్, చారి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీపీ మండల్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

బీఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్



ప్రజావారధి/మోత్కూరు

బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిందేశ్వరి ప్రసాద్ మండల్ (బీపీ మండల్ ) ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు. బీపీ మండల్ 18వ జయంతి సందర్భంగా మంగళవారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీకాంత్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 1979లో బీపీ మండల్ బీసీ కమీషన్‌గా కొనసాగిన సమయంలో ఆయన చేసిన సిఫార్సులను నేటి పాలక ప్రభుత్వాలు అమలు చేస్తే ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు పొందే వారని, రాజ్యాధికారంలో కూడా జనాభా నిష్పత్తి ప్రకారం సీట్ల పెంపు జరిగేదన్నారు. బీసీల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల, పట్టణ అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, నిలిగొండ మత్స్యగిరి, మండల నాయకులు నల్ల సతీష్, వాడపల్లి నరేష్, తొంట ఉప్పలయ్య, బోడ భాస్కర్, బుంగ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి కౌన్సిలర్ పరామర్శ



ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు కాశవారిగూడెం కాలనీలో ఇటీవల మృతి షేక్ మదర్ కుటుంబాన్ని మంగళవారం 10వ వార్డు కౌన్సిలర్ నల్ల మధు యాదవ్ పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్రె రాములు, చేతరాశి వెంకన్న, నల్ల మహేష్, జటంగి పరశురాములు, అశోక్, దాదే సాబ్, బడే సాబ్, పక్కీరు, మదార్, అక్బర్, మజీద్ తదితరులు పాల్గొన్నారు.